"మత్తు కలిగించే ప్రతిదీ హరామ్ (నిషిద్ధం)."

అబూ బుర్దా, అతని తండ్రి అబూ మూసా అల్-అష్అరీ రదియల్లాహు అన్హు నుండి ఉల్లేఖించినారు: ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తనను యమన్కు పంపినప్పుడు, ఆయనను అక్కడ తయారుచేసే కొన్ని పానీయాల గురించి అడిగాడు. దానికి ప్రవక్త ఇలా అడిగారు: "అవి ఏమిటి?" అతను ఇలా సమాధానమిచ్చాడు: "అల్-బిత్' మరియు అల్- మిజ్ర్." అప్పుడు అబూ బుర్దాను అల్-బిత్' అంటే ఏమిటని అడిగారు, అతను ఇలా చెప్పాడు: తేనెతో తయారు చేసిన రసం, మరియు అల్-మిజ్ర్ అంటే బార్లీతో తయారు చేసిన రసం. అప్పుడు ప్రవక్త ఇలా అన్నారు: "మత్తు కలిగించే ప్రతిదీ నిషిద్ధం (హరామ్)." దీనిని బుఖారీ ఉల్లేఖించారు. ముస్లిం ఉల్లేఖించిన దానిలో ఇలా ఉంది: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను మరియు ముఆద్ ను యమన్కు పంపినప్పుడు, నేను ఇలా అడిగాను: 'ఓ రసూలుల్లాహ్! మా ప్రాంతంలో అల్-మిజ్ర్ అనే ఒక పానీయం బార్లీ నుండి తయారు చేయబడుతుంది, మరియు అల్- బిత్' అనే ఒక పానీయం తేనె నుండి తయారు చేయబడుతుంది.' అప్పుడు ఆయన ఇలా అన్నారు: "మత్తు కలిగించే ప్రతిదీ నిషిద్ధం." "ముస్లిం ఉల్లేఖించిన మరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: 'రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: ఏది నమాజుకు అడ్డుపడుతుందో,
అది నిషిద్ధం.'" "మరియు అతని (ముస్లిం) ఉల్లేఖనంలో ఇలా ఉంది: 'అల్లాహ్ యొక్క
ప్రవక్తకు మాటల సారాంశం దాని ముగింపులతో ఇవ్వబడింది. అప్పుడు ఆయన ఇలా అన్నారు:
నమాజు నుండి దూరం చేసే ప్రతి మత్తు కలిగించే దానిని నేను నిషేధిస్తున్నాను.'" [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు:]

అబూ మూసా అల్-అష్అరీ రదియల్లాహు అన్హు తెలియజేశారు, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తనను యమన్కు పంపినప్పుడు, అక్కడ తయారుచేసే కొన్ని పానీయాలు నిషిద్ధమా అని ఆయనను అడిగారు, అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వాటి గురించి విచారించారు. అప్పుడు అబూ మూసా రదియల్లాహు అన్హు ఇలా అన్నారు: "అవి 'అల్-బిత్" అంటే తేనెతో తయారు చేసిన రసం, మరియు 'అల్-మిజ్ర్' అంటే బార్లీతో తయారు చేసిన రసం." ఆయనకు మాటల సారాంశం ఇవ్వబడిన తరువాత ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "మత్తు కలిగించే ప్రతిదీ నిషిద్ధం."

http://sunnah.global/hadeeth/te/show/66536